

# సూర్య

19 వ వసంతంలోకి ...

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం,27 నవంబర్ 2025

8 పేజీలు


## కోనసీమ జిల్లా రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీగా

# రూ.100 కోట్లు





- గ్రామ స్వరాజ్య సంకల్పం సిద్ధించే దిశగా అడుగులు
- పల్లె పండుగ 2.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టి పైలాన్ ఆవిష్కరణ
- రూ.1650 కోట్లతో గోదావరి వాటర్ గ్రిడ్ పథకం మంజూరు
- ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్




**అమలాపురం / రాజోలు, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రోడ్ల అభివృద్ధికి పల్లె పండుగ 2.0 నిధులు కాకుండా అదనపు ప్రత్యేక ప్యాకేజీగా రూ.100 కోట్లు కేటాయిస్తున్నట్లు పంచాయతీరాజ్ శాఖల మంత్రి మరియు ఉపముఖ్యమంత్రి కే.పవన్ కళ్యాణ్ తెలిపారు. బుధవారం శివకోడు నందు రాష్ట్ర స్థాయిలో పల్లె పండుగ 2.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టి పైలాన్ ఆవిష్కరించారు. అనంతరం పల్లె పండుగ 1.0 చేపట్టిన కార్యక్రమాలు ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను ఆయన తిలకించారు శివకోడు బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ రూ 6,787 కోట్లతో నేడు 2.0 పల్లె పండగ కార్యక్రమాన్ని ప్రారంభించామని దీనిలో 58 38 కోట్లు అంచనాతో 8571 కిలోమీటర్ల పొడవున కొత్త రోడ్లు పాత రోడ్ల పునర్నిర్మాణం మరమ్మత్తులు 375 కోట్లతో 25000 మినీ గో కులాలు, 16 కోట్లతో 157 కమ్యూనిటీ గోకులాలు, 406 కోట్లతో 15000 బస్ షెల్టర్లు రచ్చబండలు డ్రైనేజీ వంటి ఇతర పనులు, రూ.20 కోట్లతో పది డిపిఆర్సి భవనాలు, రూ.128 కోట్లతో 400 గ్రామపంచాయతీ భవనాలు నిర్మించినట్లు తెలిపారు. జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సంకల్పం సిద్ధించే దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయన్నారు ఈ సంకల్ప సాధనకు పారదర్శకత, జవాబుదారీతనంతో ప్రజలు గ్రామ పంచాయతీ సర్పంచులు ప్రజా ప్రతినిధులను భాగ స్వాములుగా చేసి అంకుటిత దీక్ష దక్షత గల విప్లవాత్మకమైన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. సంక్షేమ పథకాలతోపాటుగా యువతరానికి ఉజ్వల భవిష్యత్తును ఇచ్చే ఉద్యోగ ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఆ దిశగా ముఖ్య మంత్రివర్యులు ఎంతో తప నతో ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలని తపిస్తున్నారన్నారు. పేదరిక నిర్మూలనకు పి4 పథకాన్ని తీసుకొచ్చార న్నారు. యువత భవిష్యత్తు కొరకు కూటమి ప్రభుత్వం నిత్యం ఎంతో శ్రమిస్తోందన్నారు. రైల్వే లైన్ కూడా వస్తుందన్నారు. యువత నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాల ద్వారా స్వయంశక్తితో మంచి

- తరువాయి 2లో..

## అట్టహాసంగా నిడదవోలు

# డైమండ్ జూబ్లీ వేడుకలు ప్రారంభం

- ముఖ్య అతిథిగా విచ్చేసిన పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణకు మంత్రి కందుల దుర్గేష్ ఘనస్వాగతం



**నిడదవోలు, మేజర్ న్యూస్ :** నిడదవోలును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. నిడదవోలు పురపాలక సంఘం ఏర్పాటై 60 ఏళ్లు పూర్తైన సందర్భంగా నవంబర్ 26 నుండి 28 వరకు స్థానిక లయన్స్ క్లబ్ లో నిర్వహిస్తున్న వజ్రోత్సవ వేడుకలకు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ నేపథ్యంలో సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో గణేష్ చౌక్ నుండి ఐ లవ్ నిడదవోలు పార్క్ సెంటర్ వరకు దాదాపు 150 మంది కళాకారులతో తప్పెటగుళ్లు, కూచిపూడి, భరతనాట్యం, డప్పులు, గరగలు వంటి జానపద కళా నృత్యాలతో పూల వర్షం కురిపించి మంత్రి కందుల దుర్గేష్ ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గణేష్ చౌక్ వద్ద కొలువై ఉన్న గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కోటసత్తెమ్మ తల్లి చిత్రపటాన్ని మంత్రి నారాయణకు బహుమతిగా అందించారు.
వేదమంత్రాలు, మేళతాళాల మధ్య జ్యోతి ప్రజ్వలనతో వజ్రోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అనంతరం రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి అతిథులు అందరూ ఘన

- తరువాయి 2లో..

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను

# పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం

- కోటి సంతకాలతో కూటమి ప్రభుత్వం కళ్ళు తెరవాలి
- వైసీపీ పిఠాపురం ఇన్చార్జ్ వంగా గీత విశ్వనాథ్



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పేద విద్యార్థులు డాక్టర్ కావాలన్న కలను కూటమి ప్రభుత్వం అడ్డుకునే దిశగా అడుగులు వేస్తుందని, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని పిఠాపురం నియోజవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎంపీ వంగా గీత విశ్వనాథ్ అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం స్థానిక పిఠాపురం జగ్గయ్య చెరువు కాలనీ 20, 21, 22 వార్డుల పరిధిలో... చేపట్టారు. స్థానిక ప్రజలు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో... వైయస్సార్సీపి నియోజకవర్గ ఇన్చార్జి వంగా గీత విశ్వనాథ్ పాల్గొన్నారు. వంగా గీతా విశ్వనాథ్ కు జగ్గయ్య చెరువు కాలనీ వాసులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పేద విద్యార్థులు డాక్టర్ కావాలన్న కలను దూరం చేసేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తుందని, ప్రభుత్వ

- తరువాయి 2లో..

# కోనసీమ జిల్లా రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీగా రూ.100 కోట్లు







మొదటిపేజి తరువాయి

భవి ష్యత్తును చేజెక్కించుకోవాలన్నారు. కొబ్బరి చెట్టు ఇంటికి పెద్ద కొడుకులా ఆదాయాన్ని ఇస్తుందని, కొబ్బరి చెట్లు చనిపోకుండా అధ్యయనం చేస్తూ కోనసీమ రైతుల జీవనోపాధిగా ఉంటూ ఆదాయం ఇచ్చే విధంగా చర్యలు గైకొనడం జరుగుతుందని తెలిపారు.

తొలుత శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ పరిధిలో తలలు వాల్చేసిన కొబ్బరి చెట్లు పరిశీలించి కొబ్బరి రైతులతో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జిల్లా పర్యటనలో భాగంగా రాజోలు నియోజకవర్గం, కేశవదాసు పాలెం వద్ద శంకరగుప్తం డ్రెయిన్ పొంగి పాడైన కొబ్బరి పంటను పరిశీలించారు. కొబ్బరి తోటల్లోకి నీరు చొచ్చుకురావడానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యలు ఓపికగా విన్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ రాజ్యాంగ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. కొబ్బరి లేనిదే భారతీయ సంస్కృతి లేదని, మన సంస్కృతి, సంప్రదాయంలో భాగమైన కొబ్బరిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కోనసీమ కొబ్బరి రైతుల సమస్యకు 40 రోజుల్లో శాశ్వత పరిష్కార మార్గాలు అన్వేషిస్తామన్నారు. సంక్రాంతి తర్వాత ఒక యాక్షన్ ప్లాన్‌తో మీ ముందుకు వస్తామన్నారు. కోనసీమ పరిధిలో లక్ష ఎకరాల పరిధిలో సాగవుతున్న కొబ్బరి తోటలపై లక్ష కుటుంబాల ఆధారపడి ఉన్నాయన్నారు. వారి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తామన్నారు. కోనసీమ రైతాంగానికి గొంతుకనవుతా, వారి సమస్యలు పరిష్కరించే గళాన్ని అవుతానన్నారు. మాటలు చెప్పి వెళ్లేందుకు కాదు కోనసీమ కొబ్బరి రైతుకు అండగా ఉన్నామని చెప్పేందుకే స్థానికంగా వచ్చానన్నారు. నీటిపారుదల శాఖ నిపుణులు రోశయ్య కోనసీమ కొబ్బరి రైతు సమస్యలపై, ఇక్కడి డెల్టా గురించి రిపోర్ట్ ఇచ్చారని, దాన్ని అధ్యయనం చేసి అధికారులు సమగ్ర నివేదిక సిద్ధం చేయాలన్నారు. రెండు వారాల్లో శంకరగుప్తం డ్రెయిన్ సమస్యపై అధికారులు, రైతులతో మరోసారి సమావేశం నిర్వహిస్తామన్నారు. కోనసీమ కొబ్బరి రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కార మార్గాలు అన్వేషిస్తామని మాటిచ్చారు.

నా రాజకీయ ప్రస్థానం రాజోలు నుండే నాంది పలకడం జరిగిందని, అందుకే రాజోలు నియోజకవర్గం పట్ల తనకు ఎంతో మక్కువని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ మాట్లాడుతూ పల్లె పండుగ 1.0 జీరో ద్వారా జిల్లాలో 71 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు.

స్థానిక శాసనసభ్యులు దేవ వరప్రసాద్ ప్రసంగిస్తూ నియోజవర్గ ప్రజలకు పవన్ కళ్యాణ్ అంటే ఎంతో అభిమానం అని, ఆ ఆశయాన్ని నిలబె ట్టుకునేందుకు మొట్టమొదటిసారిగా నియోజకవర్గానికి వచ్చారన్నారు. స్థానికంగా కాలువలు, కొబ్బరి తోటలు కేరళను మైమరిపించే విధంగా పర్యాటకానికి అనువుగా ఉందన్నారు. అయితే శంకర్‌గుప్తం మేజర్ మురికి కాలువ డ్రైనేజీ పూడిక 8 కిలోమీటర్ల మేర నిలిచిపోవడంతో విధ్వంసాన్ని సృష్టిస్తోందన్నారు. సుమారు లక్ష కొబ్బరి చెట్లు చనిపోయి మూడు వారాలయ్యాయని వాటిని ఉపముఖ్యమంత్రి పరిశీలించారన్నారు డ్రైన్ చింతలమోరీ నుండి గోదావరి నదిలో కలిసే వరకు 23 కిలో మీటర్లు పొడవునా ఉందని మధ్యలో 8 కిలోమీటర్లు ఎటువంటి పూడిక తీయకుండా ఉన్నందున సముద్రపు ఆటుపోట్ల వల్ల ఉప్పునీరు అన్ని మేజర్ మైనర్ డ్రైన్‌ల ద్వారా ద్వారా మొత్తం 60 గ్రామ పంచాయతీలు నీటి కలుషితమై త్రాగునీటికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఈ శంకర్‌గుప్తం డ్రైన్ రాజోలు దుక్కదాయంగా మారిందన్నారు. 14 వేలు ఎకరాల ఆయకట్టు ఉండగా 6 వేలు మాత్రమే ఆయకట్టు సాగవుతుందని తెలిపారు. నియోజకవర్గంలో విద్యుత్ సబ్‌స్టేషన్ లేక లో-వోల్టేజ్ సమస్యను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఇటీవల కూటమి ప్రభుత్వం రూ.1650 కోట్లతో గోదావరి వాటర్ గ్రిడ్ పథకాన్ని మంజూరు చేసిందని, పైప్‌లైన్ ద్వారా సురక్షిత త్రాగు నీరు జల జీవన్ మిషన్ పథకం కింద సరఫరా అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ జి.హరీష్ మాధుర్, ఎమ్మెల్యేలు ఏ.ఆనందరావు, గిడ్డి సత్యనారాయణ, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఆర్డీఓ కే.మాధవి, పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు, జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం

**- విద్యార్థులకు రాజ్యాంగంపై అవగాహన అవసరం**

**- సయ్యద్ సలార్, సీనియర్ అడ్వకేట్**

**- ఇన్సైట్స్-ఎ స్టడీ ఆన్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ యాక్ట్-2019" అనే మ్యాగజైన్‌ను విడుదల చేసిన డాక్టర్ నాయుడు**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల జాతీయ సేవా పథకం, సజ్జన్ సమాజ్ సంయుక్త ఆధ్వర్యంలో

భారతరాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి. ఈ. వి. ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్ నాయుడు అధ్యక్షత వహించగా, ప్రముఖ సామాజికవేత్త మరియు సీనియర్ న్యాయవాది సయ్యద్ సలార్ ముఖ్యఅతిథిగా విచ్చేసారు. ప్రార్థనా గీతంతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో తొలుతగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలనువేసి నమస్కరించారు. అనంతరం డాక్టర్ నాయుడు మాట్లాడుతూ రాజ్యాంగ ముసాయిదాను రాజ్యాంగ పరిషత్ 1949 నవంబర్ 26న ఆమోదించి చట్టంగా మార్చింది. అందుకే ఈ రోజున జాతీయ న్యాయ దినోత్సవంగా జరుపుకుంటామని అన్నారు. రెండు సంవత్సరాల పదకొండు నెలల పద్దెనిమిది రోజులు కష్టపడి ప్రపంచంలోనే అతి పెద్దదైన భారత రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులకు ఈ విధమైన అంశాలపట్ల అవగాహన తప్పనిసరి అని అన్నారు. ముఖ్యఅతిథి సయ్యద్ సలార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ చట్టం గురించి, రాజ్యాంగ పీఠిక గురించి విద్యార్థులకు తెలిపారు. రాజ్యాంగంలో పొందుపరచిన ప్రాథమిక హక్కులు, విధులు, ఆదేశిక సూత్రాలు గురించి విద్యార్థులకు వివరించారు. భారత రాజ్యాంగ రచనలో వివిధ అంశాలు ఏఏ దేశాల రాజ్యాంగాలనుండి గ్రహించారో వాటిని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేసారు. సర్జన్ సమాజ్ సంస్థ డైరెక్టర్ మహమ్మద్ భాషా మాట్లాడుతూ యువకులు లక్ష సాధనకై పాటుపడాలని, దేశభక్తి కలిగి, తమ బాధ్యత తెలుసుకుని ప్రవర్తించాలని అన్నారు. విద్యార్థులచే రాజ్యాంగ ప్రమాణం చేయించారు. వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆదిత్య స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ కళాశాల ఎంబీఏ విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ మహమ్మద్ షాహిద్దీన్, వైస్ ప్రిన్సిపల్ జట్ల గణేష్ ఆధ్వర్యంలో మాక్ పార్లమెంట్ నిర్వహించారు. ఎంబీఏ విద్యార్థులు రూపొందించిన "ఇన్సైట్స్-ఎ స్టడీ ఆన్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ యాక్ట్-2019" అనే మ్యాగజైన్‌ను డాక్టర్ నాయుడు విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినం దించారు. ఈ కార్యక్రమంలో సజ్జన్ సమాజ్ ఈసీ సభ్యులు డాక్టర్ సమయ రుషిక, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, డి అశ్విని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం

మొదటిపేజి తరువాయి

మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేసే చర్యకు నిరసనగా... వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఇచ్చిన పిలుపుమేరకు... పిఠాపురం పట్టణ పరిధిలోని 30 వార్డులలో గత కొద్దిరోజులుగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. పట్టణ పరిధిలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ముగింపు వేడుకను... మూడు వార్డు లుగా గల అతిపెద్ద కాలనీ అయిన జగ్గయ్య చెరువు కాలనీలో చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి గారు ఆదేశాల మేరకు చేపట్టిన కోటి సంతకాలను గవర్నర్ గారికి పంపించడం జరుగుతుందని, ఈ కోటి సంతకాలతోనైనా కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి గారు పేద విద్యార్థుల డాక్టర్ కావాల న్న కలను నిజం చేసేందుకు 17 మెడికల్ కాలేజీలను రాష్ట్రానికి తీసుకువచ్చారని, ఎన్నికల సమయానికి 5 మెడికల్ కాలేజీ లను ప్రారంభించడం జరిగిందని, మిగిలిన కాలేజీలను కొద్దిపాటి నిధుల తో పూర్తి చేయాల్సి ఉండగా.. ఆ నిధులను కేటాయించ కుండా పిపి పి విధానంలో ప్రైవేటుకు కట్టబెట్టేందుకు కూటమి ప్రభుత్వం అడు గులు వేయడం సిగ్గుచేటు అన్నారు. జగ్గయ్య చెరువు కాలనీ వాసులు చూపించిన ప్రేమ, ఆదరాభిమానాలను తాను ఎప్పటికీ మర్చిపో లేనని,గతంలో తాను అభివృద్ధి చేసినట్టుగానే... భవిష్య త్తులో కూడా జగ్గయ్య చెరువు కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో...మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గండే పల్లి రామారావు (బాబి), పార్టీ పట్టణ అధ్యక్షులు రావుల మాధవ రావు, జగ్గయ్య చెరువు స్థానిక నాయకులు నల్లమిల్లి పవన్ కుమార్, మాదిరెడ్డి రవికుమార్, మరియు కౌన్సిలర్లు, జగ్గయ్య చెరువు కాలనీ స్థానిక ప్రజలు, విద్యార్థులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వివిధ పదవు ల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అట్టహాసంగా నిడదవోలు డైమండ్ జూబ్లీ వేడుకలు ప్రారంభం

మొదటిపేజి తరువాయి

నివాళులు అర్పించారు. ఆ తర్వాత మా తెలుగు తల్లికి మల్లెపూదండ అంటూ రాష్ట్ర గీతాలాపన ఈ సందర్భంగా నిడదవోలు డైమండ్ జూబ్లీ వేడుకల పోస్టర్ ఆవిష్కరించారు.అనంతరం మున్సి పాలిటీ ఏర్పడ్డప్పటి నుండి ఇప్పటి వరకు పనిచేసిన ఛైర్మన్లు, కౌన్సిలర్లు, అభివృద్ధిలో భాగమైన సేవా సంస్థలను, పౌరులను సన్మానించారు.

-భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించిన మంత్రి కందుల దుర్గేష్

నవంబర్ 26 భారత రాజ్యాంగం రాసిన రోజు కావడంతో ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాల్లో ఒకటైన భారత రాజ్యాంగాన్ని రాసిన డా.బి.ఆర్ అంబేద్కర్ ను మననం చేసుకొందామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదర్శప్రాయుడు అంబేద్కర్ అని వర్ణిస్తూ ఈ సందర్భంగా భారత ప్రజలమైన మేము అంటూ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం బాబా సాహెబ్ అంబేద్కర్ కు జై అంటూ నినదించారు.

-వజ్రోత్సవ స్థూపం ఆవిష్కరణ

డైమండ్ జూబ్లీ వేడుకల్లో భాగంగా మంత్రి పొంగూరు నారాయణ చేతుల మీదుగా తొలుత వజ్రోత్సవ స్థూపం ఆవిష్కరింపజేశారు. అనంతరం ప్రధానంగా నిడదవోలు నియోజకవర్గానికి గోదావరి జలాలు రప్పించే ప్రాజెక్టు, మాలకోడు చెరువు ఆధునికీకరణ, ప్రధాన రహదారులు తదితర రూ.131 కోట్ల అభివృద్ధికి సంబంధించిన శిలాఫలకాలు ఆవిష్కరించారు. అందులో భాగంగా రూ.446.50 లక్షల అంచనా వ్యయంతో బీపీఎస్, ఎల్ఆర్ఎస్ మరియు మున్సిపల్ సాధారణ నిధులతో ఆర్టీసీ బస్టాండ్ నుండి పద్మా నర్సింగ్ హెూమ్ వరకు మరియు రైల్వే స్టేషన్ రోడ్డనకు సీసీ రోడ్లు, డ్రైన్స్, ఫుట్ పాత్, సెంట్రల్ లైటింగ్, ఎంపీ రోడ్డు గణేష్ చౌక్ నుండి సబ్ స్టేషన్ వరకు ఫుట్ పాత్, డ్రైన్లు నిర్మించేందుకు ఏర్పాటు చేసిన శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు.

## నేడు, రేపు విద్యుత్ సరఫరా అంతరాయం

**పెరవలి, మేజర్ న్యూస్ :** నేడు అనగా నవంబర్ 27వ తేదీ గురువారం మరియు నవంబర్ 28వ తేదీ శుక్రవారం ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు 11 కెవి తీపర్రు ఫీడెర్ పై ఐఆర్డి ఎస్ఎస్ పనులలో భాగంగా 24 గంటల విద్యుత్ సరఫరా నిమిత్తం 33/11 కె.వి పెరవలి సబ్స్టేషన్ పరిధిలో గల తీపర్రు గ్రామమునకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగును. వ్యవసాయ విద్యుత్ ఉదయం 04.00 గంటల నుండి ఉదయం 09:00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 03:00 నుండి సాయంత్రం 06:00 గంటల వరకు ఇవ్వబడును కావున గృహ విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ ఆపరేషన్ ఎన్. నారాయణ అప్పారావు కోరారు.

# రత్నాపురంలో రైతన్న మీకోసం కార్యక్రమం



– గో ఆధారిత ప్రకృతి వ్యవసాయంతో లాభదాయకం

– రైతు సాధికార సంస్థ డైరెక్టర్ బాబురావు నాయుడు

**చింతూరు, మేజర్ న్యూస్** : రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా బుధవారం చింతూరు మండలం రత్నాపురం గ్రామంలో ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం రైతులు ఖాతాలో అన్నదాత సుఖీభవ పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వం రూ.5000లు, కేంద్ర ప్రభుత్వం రూ.2000లు కలిపి రూ.7000లు జమ చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందేశాన్ని చదివి వినిపించి రైతు ఖాతాలో జమ అయినదో లేదో తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఇల్లా చిన్నరెడ్డి మాట్లాడుతూ డిమాండ్ ఆధారిత పంటలు పండించాలని సమాజంలో నేడు మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులు మార్చుకోవాలి అని పంటల మార్పిడి పాటించాలని రాగులు జొన్నలు, సజ్జలు కొర్రలు,వంటి వాటికి మళ్లీ డిమాండ్ వచ్చిందని అన్నారు. చిరుధాన్యాల సాగు మరింత పెరగాలని ప్రకృతిలో వచ్చే వాతావరణ మార్పులకు తట్టుకునే పరిష్కారం మార్గంగా ప్రకృతి వ్యవసాయం పెద్ద ఎత్తున అవలంబించాలని ఆయన తెలియజేసారు. రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాబురావు నాయుడు మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలు ఏ విధంగా అయితే మహిళా సాధికారత కోసం ఏర్పాటు చేయడం జరిగిందో, అలాగే గో ఆధారిత వ్యవసాయం కోసం రైతులు సంఘాలుగా ఏర్పరచుకొని ప్రకృతి వ్యవసాయం చేయాలని, పురుగు మందులు వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు మరలాలాలి అని ప్రకృతి వ్యవసాయం పంటలకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉందని ఆ డిమాండ్ తగ్గట్టు రైతులు పండించాలని ఆయన కోరారు. తదనంతరం రైతు ఖాతాలో అన్న దాత డబ్బులు జమ అయ్యింది లేదో తెలుసుకొన్నారు. జిల్లా ఇంచార్జ్ భాస్కర్ జీవామృతం ఎలా తయారు చేయాలో డెమో చేసి రైతులకు చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ ఓబిల్నేని నరసింహారావు, టీడీపీ సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు, సయ్యద్ ఆసిఫ్, రైతు సాధికార సంస్థ చింతూరు డివిజన్ ఇంచార్జ్ కొండ, సూపర్వైజర్ వెంకటేష్, వాలంటీర్ వెంకన్న జనసేన నాయకుడు కన్నారావు, సచివాలయ సిబ్బంది శివరామకృష్ణ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరంలో ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర షష్టి మహోత్సవ వేడుకలు



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్** : ఏలేశ్వరం సాయిబాబా మెట్టపై ఏలానది తీరాన వేంచేసి భక్తులు కోరిన కోరికలు తీర్చే శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో షష్టి మహోత్సవ వేడుకలను ఆలయ ప్రధాన అర్చకులు ఐలూరి సాయి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని చుట్టు పక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకోవడం జరిగిందని, అనంతరం భక్తులు స్వామివారి తీర్థ ప్రసాదాలను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు చంద్రమౌళి కుమార్ శర్మ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కానూరు పంచాయతీలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**పెరవలి, మేజర్ న్యూస్** : కానూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో నవంబర్ 26వ తేదీ బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘ నంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ సర్పంచ్ బావన మధు పూర్ణచందు అధ్యక్షత వహించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.రాజ్యాంగ ప్రతిజ్ఞ: పంచాయతీ కార్యదర్శి, ఇతర సిబ్బంది, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలతో కలిసి సర్పంచ్ రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞను చేయించారు. సర్పంచ్ మధు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మనదని, దీనిని ఆమోదించిన నవంబర్ 26 తేదీ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ప్రతి పౌరుడు రాజ్యాంగం అందించిన ప్రాథమిక హక్కులు మరియు విధులను గురించి తెలుసుకోవాలని, వాటిని తప్పకుండా పాటించాలని ఆయన కోరారు.డా. బి.ఆర్. అంబేద్కర్ కృషిని కొనియాడుతూ అందరూ సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి రాజ్యాంగ విలువలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు , పంచాయతీ కార్యదర్శి టి.రాంబాబు, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఏలేశ్వరం గురుకులంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ఏలేశ్వరంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ చంద్ర శారద ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి మండల విద్యా శాఖ అధికారి అబ్బాయి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రదర్శించిన మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని కళాశాల అధ్యాపకులతో కలిసి విద్యార్థినులు వీక్షించారు. అనంతరం వ్యాసరచన, ఉపన్యాసము, చిత్రలేఖనం, పోటీలు నిర్వహించారు. విజేతలకు అతిథుల చేతులు మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థుల చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా మాట్లాడిన యం ఈ ఓ అబ్బాయి మాట్లాడుతూ రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి హృదయమని, విద్యార్థులు అందులోని హక్కులు, బాధ్యతలు తెలుసుకొని మంచి పౌరులుగా ఎదగాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర శారద మాట్లాడుతూ,రాజ్యాంగం అందించే సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి విలువలు ప్రతి విద్యార్థి ఆచరణలో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గోవిందపురంలో సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**జగ్గంపేట, మేజర్ న్యూస్** : జగ్గంపేట మండలం గోవిందపురం గ్రామంలో పంచాయతీరాజ్ శాఖ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు 43.6 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని జగ్గంపేట ఎమ్మెల్యేజ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. గోవిందపురం గ్రామ సర్పంచ్ కమ్మిల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ.. గ్రామ సచివాలయాల ద్వారా పరిపాలనా సౌలభ్యం మరింత సులభవంతం అయిందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వివిధ ధృవపత్రాలు పొందడంతో పాటు వివిధ ప్రభుత్వ పనులు మరింత చేరువయ్యాయని పేర్కొన్నారు. సామాన్యులకు రాజ్యాధికారం అందించిన రోజు ఈరోజు రాజ్యాంగ దినోత్సవం అని ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. గోవిందపురం గ్రామానికి చెందిన ప్రముఖ ఆయుర్వేదం వైద్యులు రవి వర్మతో గ్రామ అభివృద్ధి పై కొద్దిసేపు ముచ్చటించారు అనంతరం ఎమ్మెల్యేని, రవి వర్మ ని వివిధ పదవులు పొందిన నాయకులను గ్రామస్తులు శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, పోతుల మోహనరావు, అడబాల భాస్కరరావు, పైడిపాల సూరిబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, వెలిశెట్టి శ్రీను, ఎంపీటీసీ జానకి వరలక్ష్మి, నాని రాజు, కమ్మిల దుర్గాప్రసాద్, కొల్లు రామకృష్ణ, హనుమంతు పద్మనాభం, గ్రామ టిడిపి అధ్యక్షులు రామిశెట్టి చినబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య కీర్తి కిరీటం... భారత రాజ్యాంగం

– ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలలో ఒకటైన భారత రాజ్యాంగం నేడు ప్రపంచ వ్యాప్తంగా కీర్తించబడుతూ అందరికి ఆదర్శంగా నిలబడిందని ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ, డిప్యూటి ఎంపిడిఓ జి.శేఖరరెడ్డిలు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఎంతో విలువైనదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ డి.సుధీర్, వెలుగు సిసి శ్రీనుబాబు, ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది, యానిమేటర్లు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముందుగా డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

సూర్య
www.suryaa.com

మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678

అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం

**– సుందరాపల్లిలో రైతన్నా...మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న వాసంశెట్టి సత్యం**

**కె.గంగవరం, మేజర్ న్యూస్ :** రామచంద్రపురం నియోజవర్గం కె.గంగవరం మండలం సుందరపల్లి గ్రామంలో బుధవారం 'రైతన్నా...మీ కోసం' కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, తీసుకువచ్చిన మార్పులను వివరించారు. ఇంటింటికి వెళ్ళి రైతులకు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, రైతులకు కలిగిన లబ్ది వివరించి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతుల ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి



నారా చంద్రబాబు నాయుడు సందేశ పత్రాలను రైతులకు అందజేసారు. ఈ సందర్భంగా పంచ సూత్రాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మదర్ తెరిసా ఆశ్రమంలో ఘనంగా జగ్గిరెడ్డి జన్మదిన వేడుక



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రావులపాలెం మండలం ఊబలంక గ్రామం మదర్ తెరిసా ఆశ్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ పార్టీ అధ్యక్షులు, మాజీ కొత్తపేట శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి పుట్టినరోజు వేడుకలు మదర్ తెరిసా ఆశ్రమంలో మేడపాటి సిద్ధార్థ రెడ్డి (సిద్దు) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలో పిల్లల మధ్య సిద్దు కేక్ కట్ చేసి పిల్లలకు ఫ్రూట్స్, బిస్కెట్లు చాకెట్లు అందజేసి, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వీరు మాట్లాడుతూ జగ్గిరెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అలాగే దేవుడితో సమానమైన ఈ పిల్లల మధ్య ఆయన పుట్టినరోజు వేడుకలు జరపడం మాకు చాలా సంతోషకరమని తెలిపారు. మండలంలో సుమారు 200 మందికి భోజనాలు, బ్లైండ్ లైట్స్ అంధుల పాఠశాల, శుభోదయం బ్లైండ్ స్కూల్కి భోజనాలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా ఆశ్రమం నిర్వాహికులు దిడ్ల కిశోర్, ఆశ, కన్వీనర్ సుబ్బరాజు, కొవ్వూరి దుర్గారెడ్డి, మల్లిడి రామిరెడ్డి, నల్లమిల్లి సుబ్బరామరెడ్డి, తమలంపూడి తాత రెడ్డి, షేక్ ఇస్మాయిల్, నల్లమిల్లి సత్తి రెడ్డి, నల్లమిల్లి తాత రెడ్డి, మేడపాటి లచ్చిరెడ్డి, గ్రామ పెద్ద పాల్గొన్నారు.

# డాక్టర్ అడ్డాల సేవలు ఆదర్శనీయం - డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి పురస్కారం అందుకున్న డాక్టర్ అడ్డాల సత్యనారాయణని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ " మన కాకినాడ నగరంలో గత రెండున్నర దశాబ్దాలుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డా అడ్డాల సేవలు అభినందనీయమని అన్నారు. డా అడ్డాల నాగమల్లి జంక్షన్ వద్ద ఉన్న శ్రీ సత్య దంత వైద్యశాలలో ఎంతో మందికి నాణ్యమైన దంత వైద్యం అందిస్తూ వస్తున్నారని, అలాగే పలు స్వచ్ఛంద సంస్థ ల ద్వారా నిరంతర సేవలు అందిస్తున్నారని అన్నారు. డాక్టర్ అడ్డాల మాట్లాడుతూ "మానవ సేవ దేవుని సేవ" అని, సాటి మనుషులకు నిస్వార్థంగా సేవ చేయడం అంటే దేవునికి సేవ చేయడమే అని,ఒకరి కష్టాల్లో సహాయం చేయడం, వారిని ఆదుకోవడం, ప్రేమతో ఉండటం ద్వారా నిజమైన దైవత్వాన్ని పొందవచ్చని, ఇది మానవత్వం యొక్క అంతిమ లక్ష్యమని, ముందుగా



తోటి వారికి సహాయం చేయాలని, ఆ తర్వాత భగవంతుని ధ్యానం చేయాలని అప్పుడు భగవంతుని ఆశీస్సులు లభిస్తాయని, దైవారాధన అంటే కేవలం పూజలు చేయడం మాత్రమే కాదు, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం, వారి జీవితాల్లో ఆనందం తీసుకురావడమే అసలైన సేవ అని తెలిపారు. అనంతరం ఆదిత్య కళాశాల విద్యార్థులు మరియు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తేజేశ్వరరావు సమక్షంలో ఘనంగా సన్మానించారు.

# రాహుల్ గాంధీ దేశ భవిష్యత్తుకు బలమైన నాయకుడు




**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ దేశ భవిష్యత్తుకు బలమైన నాయకుడని ఏఐసిసి అబ్జర్వర్ దెబోసిస్ పట్నాయక్ అన్నారు. రంపచోడవరంలో ఆర్క రిసార్ట్స్ లో బుధవారం ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శతక బుల్లిబాబు ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐసిసి అబ్జర్వర్ దెబోసిస్ పట్నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, జిల్లాల కోఆర్డినేటర్లతో జరిగిన ఈ సమావేశంలో రానున్న రోజులలో పార్టీ బలోపేతం చేసేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో రాబోతున్నాయని, ముందుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అభిమానులను, కాంగ్రెస్ పార్టీ మాజీ నాయకులను పార్టీలోకి ఆహ్వానించాలని కోరారు. రాహుల్ గాంధీ నాయకత్వంతోనే కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రానున్నదని, రాహుల్ గాంధీ మాత్రమే దేశ భవిష్యత్తుకు బలమైన నాయకుడన్నారు. రాజ్యాంగం పట్ల పూర్తి విశ్వాసంతో పార్టీ కార్యక్రమాలు ఉంటాయని భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ కోఆర్డినేటర్ పల్లాల రామలక్ష్మి, పీసిసి డెలిగేట్ దంగేటి సత్తిబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు సిహెచ్ సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు. ఏఐసిసి అబ్జర్వర్ చేతులు మీదుగా రంపచోడవరం, అడ్డతీగల, గంగవరం మండలాలకు పార్టీ అధ్యక్షులుగా నక్కా బాల శివరామకృష్ణ, దంగేటి సత్తిబాబు, ఎన్.దుర్గాప్రసాద్‌కు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో ఘనంగా సుబ్రహ్మణ్య షష్టి



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన రాజవొమ్మంగిలో సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం సుబ్రహ్మణ్య షష్టి పర్వదినాన్ని పురస్కరించుకొని రాజవొమ్మంగి గ్రామంలోని కరెంటు ఆఫీసు సమీపంలో మంగళవారం వేద పండితులచే ప్రతిష్ఠించబడిన వల్లి దేవసేన సమేత శ్రీ కళ్యాణ కార్తికేయ సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి నాగబంధ రూపక శిలా విగ్రహం వద్ద స్థానిక భక్తులు అభిషేక అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నాగకలవిగ్రహాలసుబ్రహ్మణ్య శ్రీకొంపెల్ల వేంకట సుబ్రహ్మణ్య శర్మ ( పెద్ద తెలుగు మాస్టారు) ఇంటి వద్ద వారి జ్ఞాపకార్థం వారి తనయులు రామకృష్ణ శర్మ, గాన శ్రీనివాస శర్మ ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమం దూసరపాము రమణమూర్తి పంతులు ,కనిగిరి శ్రీనివాస్, పట్నాల ప్రసాద్, వెంకట్రావు చౌదరి, బీవీ ఎస్ ఎన్ గుప్తా తదితర భక్తులు పాల్గొని స్వామి వారి కి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అలానే స్థానిక శివాలయం కొండపై ఉన్న సుబ్రహ్మణ్య స్వామి ఆలయం వద్ద భక్తులు విశేష పూజలు చేశారు.

## జిల్లా పేరు రంపగా మార్చు చేయాలి

**-ఎంపీపీ గోము వెంకటలక్ష్మి**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన పోలవరం జిల్లాను రంప జిల్లాగా మార్చు చేయాలని, రాజవొమ్మంగి ఎంపీపీ గోము వెంకటలక్ష్మి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రంప చోడవరం కేంద్రంగా పోలవరం ప్రత్యేక గిరిజన జిల్లా గా ప్రకటించిన ప్రభుత్వం నకు కృతజ్ఞతలు, కాని జిల్లా పేరు రంప గా మార్చు చేయాలి.. ఏమైతే గిరిజన చట్టాలు,ఆశయాలు కోసం గత ప్రభుత్వం అల్లూరి జిల్లాను ప్రత్యేక గిరిజన జిల్లాగా ప్రకటించిన ప్రభుత్వం.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం పాడేరు సుదీర్ఘ ప్రయాణం ఇతర అంశాలు దృష్టి లో పెట్టుకొని కొత్తగా పోలవరం జిల్లా గా రంప చోడవరం జిల్లా కేంద్రం వల్ల ఒక్కసారి పునరాలోచనా చెయ్యాలని. ఎందుకు అంటే రంప అంటే ఒక చరిత్ర కలిగిన ప్రాంతం అని,రంప పితురి, రంప ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలు,రంప పర్యాటక ప్రాంతాలు, అలానే మారుమూల ప్రాంతాలలో బ్రిటిష్ కాలం ముందు నుండి వెలిసిన దేవాలయాలు, చారిత్రిక ప్రాంతాలు ఉన్నందున"రంప" పేరుతో జిల్లా కేంద్రం నియమించాలని ఎంపీపీ గోము వెంకటలక్ష్మి కోరారు.

## ఏకలవ్య మోడల్ పాఠశాలలో గార్డెన్ పార్టీ



**రాజవొమ్మంగి, మేజర్‌న్యూస్ :** రాజ వొమ్మంగి ఏకల వ్య మోడల్ పాఠశాలలో బుధవారం గార్డెన్ పార్టీ నిర్వహించా రు.ప్రిన్సిపాల్ కృష్ణా రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా విద్యార్థిని లు ఆటపాటలతో అలరించారు. కేరింతల కొడుతూ ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం పాఠశాల సిబ్బంది ఏర్పాటుచేసిన విందు కార్యక్రమంలో ఎంపీపీ వెంకటలక్ష్మి, తాసిల్దార్ సత్యనారాయణ, ఎంపీటీసీ గంగా దుర్గ, జనసేన మండల అధ్యక్షులు మూర్తి, వెంకటేశ్వర రాజు, ఏపీ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ సత్యవేణి తదితరులు పాల్గొన్నారు. అధ్యాపక సిబ్బంది కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# అన్నదాతల అభివృద్ధికై కూటమి ప్రభుత్వం కృషి



**–సేంద్రీయ వ్యవసాయంతో భావితరాలకు శ్రీరామరక్ష**

**–మురారి గ్రామంలో రైతన్నా మీ కోసం కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**గండేపల్లి, మేజర్ న్యూస్ :** మురారి గ్రామంలో గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్ ఆధ్వర్యంలో జరిగిన రైతన్నా మీ కోసం కార్యక్రమం వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు గరిమెళ్ళ శ్రీనివాస్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ తో కలిసి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా ఇంటింటికి వెళ్లి రైతన్నా మీకోసం కరపత్రాలను అందజేశారు. ప్రభుత్వం అన్నదాతలకు అందిస్తున్న పెట్టుబడి సాయంతో పాటు వివిధ పథకాల గురించి వారికి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఎంపీ సానా సతీష్, జ్యోతుల నవీన్ చేతుల మీదుగా ధాన్యం డ్రయర్ ప్రారంభించారు. మాట్లాడుతూ అన్నదాతలకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు. కర్షకులను చైతన్యవంతులను చేసేందుకు రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు.నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అనే పంచ సూత్రాల ద్వారా అన్నదాతలకు అండగా నిలుస్తుందన్నారు.పురుగుమందులతో, యూరియా అధిక వినియోగంతో మనం పండించే పంట మన పిల్లలు తినే ఆహారం విషతుల్యం అవుతుందనితెలుసుకోవాలన్నారు. క్యాన్సర్ వంటి మహమ్మారి పెరగడానికి కారణం రసాయన ఎరువులు, పురుగుమందులేనని గుర్తించాలన్నారు.మరలా అందరూ ప్రకృతి సేద్యం, సేంద్రీయ సేద్యం వైపు మరలాల్సిన అవసరం ఉందన్నారు. సరైన పంట వేయడంతో పాటు సరైన సమయానికి దిగుబడి వచ్చే విధానాలు అవలంబించడం ద్వారా గిట్టుబాటు ధరలు పొందవచ్చన్నారు. అగ్రిటెక్ ద్వారా వ్యవసాయంలో సాంకేతికసాయాన్నిఅందించడం జరుగుతుందన్నారు. డ్రోన్ల ద్వారా మందులు, ఎరువులు పిచికారీ చేయడం వల్ల సమయం, ఖర్చు అదా అవుతుందన్నారు. రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ – పి. యం. కిసాన్ పథకం కింద రెండు విడతల్లో ఒక్కొక్కరికి రూ. 14 వేల వంతున అందజేశామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రూ.13,500 మాత్రమే ఇచ్చి రైతులను మోసం చేశారన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు,మహిళా రైతులకైతే 35శాతం సబ్సిడీ ద్వారా వ్యవసాయ అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు. కొబ్బరిలోనే 20 వరకూ పరిశ్రమలు పెట్టుకోవచ్చన్నారు. అరటికి సంబంధించి 10 వరకూ పరిశ్రమలు పెట్టుకోవచ్చన్నారు. డైరీలు పెట్టుకోవచ్చని సూచించారు. రైతు కుటుంబానికి సంధించిన మహిళలకు, పిల్లలకు సబ్సిడీ మీద రుణాలు ఇచ్చి పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు.ప్రకృతి వ్యవసాయం మీద దృష్టి పెట్టాలన్నారు. ఒక బస్తా యూరియా బదులు ద్రవ జీవామృతం వాడితే మంచిదన్నారు. ఎరువుల ఖర్చు, పెట్టుబడి ఖర్చు తగ్గిస్తే తగిన ఆదాయం లభిస్తుందని ఆదిశగారైతులుఆలోచించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, తోట నవీన్, పోతుల మోహనరావు, కొర్పు సాయి తేజ ఎస్వీఎస్ అప్పలరాజు, పరిమిబాబు, అడబాల భాస్కరరావు, ఉంగరాల రాము, కుంచె రాజా, కందుల చిట్టిబాబు, ఉండవల్లి వీర్రాజు, అడబాల ఆంజనేయులు, కంటిపూడి సత్యనారాయణ, దిడ్డి శ్రీను , గండేపల్లి ఎండిఓ హరికృష్ణ సత్యారెడ్డి,గండేపల్లి జగంపేట ఏవోలు లక్ష్మి, నరసింహ ఉద్యాన శాఖ అధికారిని శ్రీవల్లి, అధికారులు పాల్గొన్నారు.%–

# లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని సీఐటీయూ ధర్నా



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** నాలుగు లేబర్ కోడ్స్‌లను రద్దు చేయాలని పిఠాపురం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఏటియు మండల కన్వీనర్ కే. చిన్న మాట్లాడుతూ... బ్రిటిష్ వాళ్ళు కాలం నుంచి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను ఏకీకృతం చేసి కేవలం నాలుగే లేబర్ కోడ్స్ గా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నిర్ణయాన్ని వ్యతిరేకించాలని, రద్దు చేయాలని చేశారు. కార్పొరేట్ కు లాభాలు, కార్మికులకు నష్టాలు చేకూర్చే ఈ కోడ్స్ ను రద్దు చేయాలని నవంబర్ 26 భారత రాజ్యాంగం ఆమోదించిన రోజున రాజ్యాంగంలో పొందుపరిచిన కార్మిక ప్రజల హక్కులను కేంద్ర ప్రభుత్వం చెరిపివేసేపని చేస్తుందని, దానికి తోడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కార్మికుడు 12 గంటల్లో పనిచేయాలనే నిర్ణయ జీవోను తీసుకువచ్చి కార్మికులకు ఎక్కువమంది ఈ అధిక పని గంటల వల్ల శ్రమ చేయలేని పరిస్థితిలో ఏర్పడతాయన్నారు. మహిళలకు నైట్ షిఫ్ట్ సౌకర్యం కల్పించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని, ఎక్కడైతే పని ప్రదేశాల్లో మహిళలు పని చేస్తున్నారో ఆ మహిళలు ఇంటికి చేరే వరకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకునే విధంగా చట్టం చేయాలన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం కేంద్రానికి ఊడిగం చేసే పనులు మానుకోవాలని, కార్మిక హక్కులు సాధించుకునే వరకు సిఐటియు కార్మికుల తరపున పోరాటం చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులు, పప్పుల వీరబాబు, నాగేశ్వరరావు, జి.అప్పారావు, డి.సత్యనారాయణ, సూర్యనారాయణ, కె.మణి,ఎం. సత్తిబాబు, విశ్వనాథం, జి.వీరబాబు నందీశ్వర రావు, పి రామకృష్ణ, వి. తాతాజీ,గణేష్, వి. బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువలు కాపాడాలి

**– డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాసరెడ్డి**



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ఆదిత్య విశ్వవిద్యాలయంలోని ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. రాజ్యాంగ దినోత్సవాన్ని మన రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా హక్కులు, విధులు మరియు ప్రజాస్వామ్య స్ఫూర్తి గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని ముఖ్య అతిధిగా పాల్గొన్న యూనివర్సిటీ డిప్యూటీ ప్రో చాన్సలర్ డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దేశ పౌరులందరూ ముఖ్యంగా విద్యార్థులు రాజ్యాంగ విలువలు కాపాడాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం. బి. శ్రీనివాస్, ప్రో వైస్ చాన్సలర్లు ,డాక్టర్ ఎ. రమేష్, డాక్టర్ ఎస్. రమాశ్రీ, రిజిస్ట్రార్ డాక్టర్ జి. సురేష్ మరియు డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ డి. కిషోర్ హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్.ఎస్.ఎస్.యూనిట్ రాజ్యాంగ దినోత్సవ క్విజ్ పోటీ నిర్వహించింది. దీనికి 78 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ క్విజ్‌లో ప్రవేశిక, ప్రాథమిక హక్కులు, విధులు, ఆదేశిక సూత్రాలు, కీలక వ్యాసాలు మరియు రాజ్యాంగ నిర్మాణం వంటి అంశాలు ఉన్నాయి. ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఐ.వి. వీరాంజనేయులు సమన్వయంతో, వాలంటీర్ల సహకారంతో విజయవంతంగా నిర్వహించారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ముందుగా ఎంపీపీ మార్గన గంగాధర్,ఎంపిడివో మహేష్ భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాల్గొన్న అధికారులు,సిబ్బంది ప్రతిజ్ఞ చేయించారు.భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ సభ ఆమోదించిందని తెలిపారు.ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని 2015 నుంచి ఏటా నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ దినంగా జరుపుకుంటున్నామని తెలియజేసారు.భారత రాజ్యాంగం విశిష్టత,గొప్పతనం స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గండేపల్లిలో ప్రైవేట్ ఇంటర్మీడియట్ డిగ్రీ కాలేజీ నిర్మాణం

**–శంకుస్థాపనకి విచ్చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గండేపల్లిలో సింగరం పాలెం వెళ్లే రహదారి పక్కన శివ పార్వతి నగర్‌లో రాజమహేంద్ర కి చెందిన ప్రతిష్ట ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ వారు ఇంటర్మీడియట్, డిగ్రీ ప్రైవేట్ కళాశాల నిర్మించేందుకు బుధవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. కరస్పాండెంట్ వరలక్ష్మి దంపతులు తో మాట్లా డుతూ పల్లె ప్రాంతాలలో ఉన్నత విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించేందుకు చేస్తున్న కృషిని అభినందనీయ మన్నారు. మా ప్రాంత విద్యార్థిని విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లే బాధ్యత ఈ విద్యాసంస్థల వేనని అని తెలిపారు. ఈయన వెంట మండల పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్రావు మండల మాజీ సొసైటీ అధ్యక్షులు సీనియర్ నాయకులు పరిమి బాబు మండల యువత అధ్యక్షుడు సుంకవల్లి రమేష్ బి రామకృష్ణ. ఎలమాటి కాశి. చాగంటి వీర వెంకట సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనుల పరిశీలన

**– డిప్యూటి ఎంపిడిఓ జి.శేఖర్‌రెడ్డి**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పల్లెలను పరిశుభ్రంగా ఉంచేం దుకు తగిన చర్యలు తీసుకోవాలని డిప్యూటి ఎంపిడిఓ జి. శేఖర్‌రెడ్డి సూచించారు. బుధవారం పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ సూచనల మేరకు మండలంలోని పులిమేరు గ్రామంలో శానిటేషన్ పనులను డిప్యూటి ఎంపిడిఓ శేఖర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆయన పర్యటిస్తూ డ్రైన్లలో ఎప్పటికప్పుడు పూడిక తీయించి, దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని, ఇంటింటికి వెళ్ళి తడి చెత్త పొడి చెత్త వేర్వేరుగా సేకరణ నిర్వహించి, ఎస్‌డబ్లుపి కేంద్రాలకు తరలించాలన్నారు. గ్రామం పరిశుభ్రంగా ఉండాలని, చెత్త, చెదారం వీధులలో వేయకుండా పంచాయతి కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్‌డబ్లుపి కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం పంచాయతీలో హౌస్ టాక్స్ వసూళ్ళు, ఐవిఆర్ఎస్ కాల్స్, సర్వేలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట పంచాయతీ సెక్రటరీ ప్రతాప్, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# వివేకానందాలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం




**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** మన దేశ చరిత్రలో ఎంతో గౌరవవంతమైన రెండు సందర్భాలు రాజ్యాంగ దినోత్సవం,జాతీయ న్యాయ దినోత్సవం లను పురస్కరించుకొని బుధవారం స్థానిక శ్రీ స్వామి వివేకానంద విద్యా సంస్థల్లో కరెస్పాండెంట్ ఒమ్మి రఘురామ్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డా.బి ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పిల్లలు అంబేద్కర్, బాబు రాజేంద్రప్రసాద్ తదితర దేశ నాయకుల వేషధారణలతో అలరించారు. ఈ సందర్భంగా ఒమ్మి రఘురామ్ మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవం 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగసభ ఆమోదించిందని. అందుకే ఈ రోజును రాజ్యాంగ దినోత్సవంగా మనం జరుపుకుంటామన్నారు.మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పొడవైన,అత్యంత సమగ్రత కలిగిన రాజ్యాంగమని.రాజ్యాంగం మన ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ, సమానత, న్యాయం, స్వాభిమానం అనే విలువలను అందిస్తుందని.మన హక్కులు మనకు శక్తినిస్తాయని,మన కర్తవ్యాలు దేశాన్ని బలంగా నిలబెడతాయన్నారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పాటు శ్రమించిన రాజ్యాంగ నిర్మాతలందరికీ మనం ఈ రోజున కృతజ్ఞతలు తెలపాలన్నారు.వారు మన దేశ భవిష్యత్తును నిర్మించిన శిల్పులని అన్నారు.జాతీయ న్యాయ దినోత్సవం కూడా ఇదే రోజున జరుపబడుతుందని. ఎందుకంటే ఈ రోజే మన దేశ న్యాయ వ్యవస్థకు పునాది అయిన రాజ్యాంగం ఆమోదించబడిందని అన్నారు. న్యాయవ్యవస్థ అంటే తప్పు చేసిన వారిని శిక్షించడం మాత్రమే కాదు,నిర్దోషులను రక్షించడం,బలహీనులకు బలంగా నిలబడటం,ప్రజల హక్కులను కాపాడటం కూడా అని అన్నారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయసేవలో పనిచేసే అందరూ ప్రజల న్యాయహక్కులను రక్షించేందుకు రాత్రింబగళ్లు శ్రమిస్తున్నారని,వారికి మనం గౌరవం తెలియజేయాలన్నారు. ఈ రెండు దినాలు మనకు ఒక సందేశం ఇస్తాయని అవి మనరాజ్యాంగాన్ని గౌరవించాలని,హక్కులను వినియోగించుకోవాలని, కర్తవ్యాలను నిర్వర్తించాలని, న్యాయం, సమానత,సత్యం అనే విలువలను మన జీవితంలో పాటించాలన్నారు.మన దేశం ముందుకు సాగాలంటే, ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని ఒక పుస్తకం కాకుండా, ఒక బాధ్యతగా చూడాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అచ్యుతాపురంలో రైతన్న మీకోసం కార్యక్రమం



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అన్నదాత కళ్ళల్లో ఆనందం నింపడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టీడీపి మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య పేర్కొన్నారు. బుధవారం పోలవరం జిల్లా ఎటపాక మండలం కృష్ణవరం పంచాయతీ లోనీ అచ్యుతాపురం (కొత్తూరు)లో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు ప్రారంభించారు. ఆయన రైతులు వద్దకు వెళ్ళి కరపత్రాలలో ఉన్న సూత్రాలు వివరించి, పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నదాతల కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టబోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎప్పుడు అండగా ఉంటుంది అని ఆయన అన్నారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రమేష్, టీడీపీ నాయకులు దానే రాజు తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం ఇంటి నిర్మాణ సామాగ్రి వితరణ




**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు మండలం ఏడుగురాళ్లపల్లి పంచాయతీ కాటుకపల్లి గ్రామానికి చెందిన కుంజా రామారావు ఇల్లు మంగళవారం సాయంత్రం 4 గంటల సమయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీ అగ్నిప్రమాదం జరిగింది. విషయం తెలుసుకున్న జేకేసీ ట్రస్ట్ చైర్మన్, చింతూరు మండల టీడీపీ అధ్యక్షులు మహమ్మద్ జమాల్ ఖాన్ తెల్లవారుజామున 5.25 గంటలకు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.ట్రస్ట్ ద్వారా సహాయం చేస్తామని తెలిపారు. బాధితులను వెంటనే చింతూరు పిలిపించి ఇంటికి సరిపడా 10 రేకులు, 10 పైపులు, 20 కేజీల బియ్యం, నిత్యావసరాల కొరకు రూ.5000లు నగదు అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బొర్రా నరేష్, పి.సల్మాన్ రాజు, ఎండి రియాజ్, చెలికాని ఉమామహేశ్వరరావు, జానీ తదితరులు పాల్గొన్నారు.

# మాట తప్పని నాయకుడు చంద్రబాబు

**– పోలవరం జిల్లా ఏర్పాటు పై హర్షం వ్యక్తం చేసిన టీడీపీ నాయకులు**





**ఎటపాక, మేజర్ న్యూస్:**ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ముంపు మండలాలను కలుపుతు పోలవరం జిల్లా చేయడంపై అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్, వైస్ యంపిపి దొంతు మంగేశ్వర రావు, టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, సొసైటీ చైర్మన్ మాచినేని రాజేష్, టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయంలో తూర్పుగోదావరి జిల్లాలో వున్న ముంపు మండలలైన చింతూరు, వి.ఆర్.పురం, కూనవరం, ఎటపాక మండలను అల్లూరి సీతారామ రాజు జిల్లా లో కలపడం జరిగింది అని,దాంతో ముంపు మండల ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే సుమారు 350 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయవలసి వచ్చేది అని, జిల్లా కేంద్రానికి వెళ్ళాలి అంటే రెండు రోజుల సమయం పట్టేది అని, ఇట్టి విషయాన్ని పలుమార్లు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి, జిల్లా ఇంచార్జి మంత్రులు గుమ్మడి సంధ్య రాణి, అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకెళ్లాడం జరిగింది అని ఆయన తెలిపారు. 2022 గోదావరి వరదల సమయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ముంపు మండలను పర్యటించి, ముంపు మండలాల ప్రజలు కష్టాలను అడిగి తెలుసుకొనడం జరిగింది అని, ఎన్నికల ముందు ముంపు మండలాలను కలుపుతూ పోలవరని జిల్లా కేంద్రంగా ప్రకటిస్తానని హామీ ఇవ్వడం జరిగింది అని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం గెలిచిన అతి తక్కువ కాలంలోనే పోలవరాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించడం హర్షనీయమని ఆయన అన్నారు. మాట తప్పని నాయకుడు చంద్రబాబు నాయకుడు అని అన్నారు. పోలవరాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించినందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయకుడుకు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కు ముంపు మండలాల ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేస్తున్నామని, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన అన్నారు.

## అంగరంగ వైభవంగా షష్టి మహోత్సవాలు





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని గ్రామాల్లో సుబ్బారాయుడి షష్టి మహోత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా సాగాయి. ముఖ్యంగా ఆత్రేయపురం సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఆలయంలో ఉదయం అభిషేకాలు, సాయంత్రం గ్రామోత్సవం రాత్రి కళ్యాణం రమణీయంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పువ్వు పడగలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులందరికీ అన్నసంతర్పణ చేశారు. తెలంగాణ తదితర సుదూర ప్రాంతాలకు చెందిన భక్తులు కూడా స్వామివారిని దర్శించి మొక్కుబడును సమర్పించారు. అలాగే వాడపల్లి, పేరవరం, నార్కెడిమిల్లి, ర్యాలీ, ఉచ్చిలి తదితర గ్రామాల్లో ఆలయాలు భక్తులతో శోభిల్లాయి.

## సంక్రాంతి సంబరాలకు సహకరించాలి





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** జనవరిలో ఆత్రేయపురం కాలువ రేవులో నిర్వహించనున్న సంక్రాంతి సంబరాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తాసిల్దార్ టీ.రాజేశ్వరరావు ఎంపీడీవో బి.కే.ఎస్.ఎస్. వెంకట్ రామన్‌లు కోరారు. బుధవారం ఆత్రేయపురం రేవు నుండి ఉచ్చిలి లాకుల వరకు కాలువ వెంబడి ఉన్న పూతరేకుల వ్యాపారాల, ఇతర షాపుల ఆక్రమణ దారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్సవాలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా సహకరించాలన్నారు. దుకాణాలు వెనక్కి జరుపు కోవడంతో పాటు ఎక్కడికక్కడ డస్ట్ బిన్‌లు ఏర్పాటు చేసుకుని శుభ్రంగా ఉంచాలన్నారు. ఆత్రేయపురం పూతరేకుల ఇమేజ్ పోకుండా రుచి, శుచికరమైన నెయ్య వాడాలన్నారు. ఎవరైనా కల్తీ నెయ్యి వాడితే చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఎం.ఆర్.కే.రాజు తదితరులు ఉన్నారు.

# భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శం



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మన దేశ రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శమని ప్రభుత్వాసుపత్రి ప్రధాన వైద్యురాలు ఆర్.ఉమ మహేశ్వరి, వైద్యులు వి.శ్రీవిద్యలు పేర్కొన్నారు. బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పెద్దాపురం ప్రభుత్వాసుపత్రి నందు భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు ఉమ మహేశ్వరి, శ్రీవిద్యలు మాట్లాడుతూ రాజ్యాంగ ప్రాముఖ్యత, ప్రజాస్వామ్య విలువలు, ప్రాథమిక హక్కులు, దేశం పాలనా విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ సిస్టర్ రమాదేవి, ఫార్మసిస్ట్ కమల కుమారి, నర్స్ శారద, సిబ్బంది భగవాన్, రాజా, పలువురు పాల్గొన్నారు.

దీనిలో భాగంగా భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముందుగా డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

# 27న కత్తిపూడిలో 'గొర్లి నాగేశ్వరరావు' ప్రాయోజిత సంగీత విభావరి



**శంఖవరం, మేజర్ న్యూస్** : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని కొత్త కొత్తూరు వీధిలో గురువారం 27 రాత్రి 8 గంటలకు సంగీత విభావరిని నిర్వహించ నున్నారు. ఈ వీధిలో పంతం వారి మెట్టన పంచాయతీ ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ ప్రాంతంలో స్వయంభువుగా ఆవిర్భవించిన శ్రీవల్లి, దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం కళా వేదిక ప్రాంగణంలో ఈ సంగీత విభావరిని నిర్వహిస్తారు. స్వామి కల్యాణోత్సవాల సందర్భంగా డిసెంబర్ 4 వరకూ నిర్వహిస్తున్న వివిధ కళా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా విజయవాడ డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సభ్యులు, ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు గొర్లి నాగేశ్వరరావు ప్రాయోజిత కార్యక్రమంగా ఈ సంగీత విభావరిని నిర్వహించ నున్నారు. సతీష్ ఆర్కెస్ట్రా అనేది రాజమహేంద్రవరం టి.నగర్ ప్రాంతంలోని ఆర్కెస్ట్రా బ్యాండ్ బృందం స్వంత వాయిద్యాలు, పరికరాలతో వినసొంపైన సంగీత, గాత్ర మాధుర్యాలను అందిస్తుంది. దీంతో సతీష్ ఆర్కెస్ట్రా పట్ల సంగీత ప్రియులైన శ్రోతలకు మంచి ఆసక్తి ఉంది. శ్రోతల పాటల అభ్యర్థనలను అంగీకరించి సంగీత ప్రదర్శనలను అందించడం రాజమహేంద్రవరం సతీష్ ఆర్కెస్ట్రా సంగీత విభావరి ప్రత్యేకత. దీంతో కత్తిపూడిలో గొర్లి నాగేశ్వరరావు ప్రాయోజిత రాజమహేంద్రవరం సతీష్ ఆర్కెస్ట్రా చూసి తీరాల్సిందే అనే ఆసక్తి నవయువ తరంలో బాగా నెలకొంది. కాగా ఈ సంగీత విభావరికి కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, మాజీ ఎమ్మెల్యే పంతం గాంధీ మోహన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ సంస్థ బోర్డు డైరెక్టర్ వెన్నా ఈశ్వరుడు (శివ) తదితరులు ముఖ్య అతిథులు, అతిథులుగా హాజరు కానున్నారు. ఈ కార్యక్రమానికి గాన, సంగీతాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఈ సంగీత విభావరి ప్రయోజితకర్త, విజయవాడ డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సభ్యులు, ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు గొర్లి నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

# వేంకటేశ్వరస్వామి జన్మ నక్షత్ర ప్రత్యేక పూజలు, అభిషేకాలు





**– పాల్గొన్న కేఎస్పీఎల్ సీఈవో మురళీధర్**

**కాకినాడ, మేజర్ న్యూస్** : కాకినాడ సాంబమూర్తి నగర్‌లోని శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ శ్రీ శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం శ్రీ వెంకటేశ్వర స్వామి జన్మ నక్షత్రమైన శ్రవణం సందర్భంగా శాస్త్రవేత్తంగా వేద పండితులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమ నిర్వహణ జరిగింది. ఈ సందర్భంగా కాకినాడ సిపోర్ట్స్ లిమిటెడ్ సిఇఓ మెర్ల మురళీధర్–కృష్ణవేణి దంపతులు కుటుంబ సమేతంగా పాల్గొని అత్యంత వైభవంగా శాస్త్రోక్తంగా వేద పండితులచే మూలవిరాట్‌కు రకరకాల ద్రవ్యాలచే అభిషేకాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు హాజరై అభిషేకాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జెఎన్టీయుకెలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు






**కాకినాడ, మేజర్‌న్యూస్** : జెఎన్‌టియుకె ప్రాంగణంలో ది.26.11.2025 ఉదయం 76వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను సెనేట్ హాలు నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపకులపతి ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కె.ప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేయగా అతిథిగా ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ. ఆర్.శ్రీనివాసరావు వేదికనలంకరించారు. ఈ సందర్భంగా అతిథులు డా. బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ. సి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రజాస్వామ్య దేశంగా అవతరించిన మన దేశానికి దిక్సూచి భారత రాజ్యాంగం అన్నారు. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం వంటి విలువలు ప్రతి భారత పౌరుడు పాటించాల్సిన మార్గదర్శకాలు. విద్యార్థులు రాజ్యాంగంలోని హక్కులు మాత్రమే కాకుండా తమ కర్తవ్యాలను కూడా అర్థం చేసుకుని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. ప్రతీ ఒక్కరు విద్యార్థి దశ నుండే రాజ్యాంగంపై అవగాహన పెంచుకుని ఇతరులకు కూడా రాజ్యాంగం యొక్క ఆవశ్యకతను వివరించాలన్నారు. ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ. ఆర్.శ్రీనివాసరావు మాట్లాడుతూ 76 సంవత్సరాల నుండి భారతదేశం ఆర్థిక అసమానతలు లేని దేశంగా మరియు సమైక్యంగా ఉండటానికి కారణం భారత రాజ్యాంగమేనన్నారు. రాజ్యాంగ దినోత్సవం యువతలో రాజ్యాంగంపై అవగాహన పెంపొందించడానికి ఒక అవకాశము. రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం వంటి మూల్యాలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత. విద్యార్థులు ఈ స్ఫూర్తితో ముందుకు సాగి దేశ నిర్మాణంలో తమ పాత్రను పోషించాలి అని అన్నారు.

ముందుగా యూనివర్శిటీ ప్రాంగణంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహాలకు అతిథులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అతిథులు ప్రతీఒక్కరి చేత భారత రాజ్యాంగ పీఠికను చదివింపజేసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు, యుసిఇకె ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, టీచింగ్ & నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధితులకు వైసీపీ సహాయం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : ఆత్రేయపురం చిన్నపేటలో సోమవారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో ఇంటితో సహా సర్వస్వం కోల్పోయిన పంపి శాంత కుమారి కుటుంబ సభ్యులకు వైసిపి అండగా నిలిచింది. నియోజకవర్గ నాయకుడు ఎమ్మెస్సార్ తనయుడు మేడపాటి సిద్ధార్థ రెడ్డి బుధవారం బాధితులను పరామర్శించి రూ.15 వేలతో పాటు 75 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ బాధితులకు అండగా ఉంటామని, ఎటువంటి ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు చిలువూరి రామకృష్ణంరాజు, ముదునూరి కృష్ణంరాజు, గొట్టుముక్కల గోపిరాజు, వేగేశ్న గోపాల్ రాజు, గోపిరాజు, నంద్యాల రామకృష్ణంరాజు, రొట్టె దావీదు తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనతో పనిచేయాలి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** నేటి యువత అంబేద్కర్ ఆశయ సాధనతో పనిచేయాలని ఎంపీడీవో బి.కే.ఎస్.ఎస్. వెంకట్ రామన్, తాసిల్దార్ టి.రాజేశ్వరరావు లు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ కర్త డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమములో డిప్యూటి ఎంపిడిఓ పి.వి.ఆర్.కె.రాజు, ఎంఈఓ పి.వి.ప్రసాదరావు, పరిపాలనాధికారి వి.రామ స్వరూప్, కార్యదర్శి, ఆర్.వి.ఎస్. ఎస్.ప్రసాద్, మండల పరిషత్ సిబ్బంది, విద్యా శాఖ సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వెంకన్న అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి నిత్య అన్నదాన పథకానికి బుధవారం మేడ్చల్ జిల్లా, దమ్మాయిగూడకు చెందిన నూరి సూర్యనారాయణ, సత్యవతి, సాయి సంతోష్, కుటుంబ సభ్యులు రూ.1,00,116 లు అందించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సూపరెంటెంట్ రాంబాబు స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

# రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు ఉద్యమించాలి



**రంపచోడవరం, మేజర్ న్యూస్** : రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు ప్రతీ ఒక్కరు ఉద్యమించాలని, కన్నారం గ్రామస్తుల సమస్యలు పరిష్కరించాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను డిమాండ్ చేసారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రంపచోడవరం మండలం కన్నారం గ్రామంలో భారత రాజ్యాంగం ద్వారా ఆదివాసులకు కల్పించబడిన ఆదివాసి చట్టాలు, హక్కులపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఆదివాసిల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రాంతమైన ఏజెన్సీ ప్రాంతంలో బలమైన ఆదివాసి చట్టాలు అమలులో ఉన్నాయని, అయితే పాలకులు, స్థానిక అధికారులు నిర్లక్ష్యం వలన ఆదివాసీ చట్టాలు అమలుకు నోచుకోక హక్కులు దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఏజెన్సీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, ఏజెన్సీ ప్రాంతంలో వలస నాన్ ట్రైబల్స్ ను అరికట్టాలని, 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి అక్రమ కట్టడాలను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఆ గ్రామ సమస్యలను ఉద్దేశించి మాట్లాడుతూ కన్నారం రోడ్డు శాంక్షన్ అయ్యి ఆరు సంవత్సరాల దాటినప్పటికీ కంకర్ రాళ్ళు పోసి వదిలేసారని, ఇప్పటివరకు రోడ్డు నిర్మాణం పూర్తి చేయకపోవడం వలన కన్నారం గ్రామం, బూరుగు బంద, కొత్త వీధి, చాపరాయిపల్లి, గొంద్రాస్ మంద, లోతుపాలెం, మునిని గుంట, తదితర గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేశారు. అదేవిధంగా కన్నారం గ్రామ పరిధిలోగల రెండు అడవి కొండలు ఆ గ్రామాలకు చెందిన గ్రామస్తులు పూర్వం నుంచి కాపాడుకుంటూ అడవిని పరిరక్షించుకుంటూ అడవిపై ఆధారపడి జీవిస్తున్నారని, అడవి చుట్టుపక్కల కొండ చుట్టుపక్కల స్థానిక ఆదివాసులకు సెటిల్మెంట్ పట్టాలు ఉన్నాయని, కానీ అక్కడ అటవీశాఖ అధికారులు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా అక్రమ సర్వేలు నిర్వహించడం వలన గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారని, సెటిల్మెంట్ పట్టాలు కలిగిన భూములు సర్వే చేయడం వలన ఎందుకు ఇలా చేస్తున్నారో అర్థం కాక ప్రజలు సంఘం దృష్టికి తీసుకు వచ్చారని ఆయన తెలియజేశారు. ఆదివాసులు ఉన్నచోటే అడవి పరిరక్షించబ డుతుందని, అడవిని పరిరక్షించే పేరుతో అటవీ శాఖ అధికారులు పట్టాలు కలిగిన భూ రైతుల అనుమతులు లేకుండా సర్వేలు చేయటం సరికాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మడకం రామకృష్ణ దొర, కుంజం ప్రసాద్ దొర, కుంజం వెంకన్న దొర, అబ్బులు దొర, మడకం కుమారి, కత్రం బాపనమ్మ పాల్గొన్నారు.

# కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో సత్తా చాటిన డి.వర్షిత



**సామర్లకోట, మేజర్ న్యూస్** : సామర్లకోటలో, 7వ తరగతి చదువుతున్న డి.వర్షిత రాజమహేం ద్రవరంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ 69 వ అంతర్ జిల్లా కరాటే ఛాంపియన్ షిప్ 2025– 26 పోటీలలో సత్తాచాటి తృతీయ స్థానంలో నిలిచి బ్రాంజ్ మెడల్ సాధించింది. రాజమహేంద్రవరంలో ది.25న జరిగిన ఛాంపియన్ షిప్ పోటీలలో బ్రాంజ్ మెడల్ సాధించడర పట్ల డి. వర్షితకు భాష్యం విద్యా సంస్థలు చైర్మన్ భాష్యం రామకృష్ణ జోనల్ ఇంచార్జ్ గోవిందరాజు , ప్రిన్సిపాల్స్ సూర్య, శిరీష మరియు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సామర్లకోట కెనాల్ రోడ్డుకు మరమ్మత్తు పనులు



**సామర్లకోట, మేజర్ న్యూస్** : సామర్లకోట నుంచి రాజమండ్రి కెనాల్ రహదారిలో ఎట్టకేలకు బుధవారం రోడ్డు మరమ్మత్తు చేపట్టారు. సామర్లకోట నుంచి మేడపాడు వరకు ఈ రహదారి అత్యంత దుర్భరంగా మారింది. ఈ రహదారి గోతులతో నిండిపోవడంతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయనీ పలువురు వాపోతున్న విషయం విధితమే. సామర్లకోట లోని ఓవర్ బ్రిడ్జి ఫ్యాక్టరీ వద్ద నుంచి రోడ్డుకు మరమ్మత్తు పనులను చేపట్టారు. సామర్లకోట నుండి రాజమండ్రి వరకు ఉన్న కెనాల్ రోడ్డును పూర్తిస్థాయిలో రిపేర్లు చేయాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

# భక్తుల కోరిక నెరవేరిన వేళ...





**మంత్రి సుభాష్ చొరవతో**

- చారిత్రాత్మక ఘట్టం.. నూతన ముఖద్వారానికి అంకురార్పణం
- కొబ్బరికాయలు కొట్టి పనులు ఘనంగా ప్రారంభించిన నాయకులు
- రామచంద్రపురం నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి సుభాష్ కృషి
- కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం వెల్లడి

**కె.గంగవరం, మేజర్ న్యూస్** : శ్రీ ఉమా సమేత సోమేశ్వరస్వామి ముఖద్వార నిర్మాణం అనేది భక్తుల కోరిక... నేటితో నెరవేరింది. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చొరవతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం కె.గంగవరం మండలంలోని సుందరపల్లి గ్రామంలో ఉన్న శ్రీ ఉమా సమేత సోమేశ్వరస్వామి ముఖద్వారం నిర్మాణానికి బుధవారం ఆలయ పండితుల వేద మంత్రోచ్ఛరణల మధ్య భూమి పూజ, శంకుస్థాపన జరిగింది. మంత్రి సుభాష్ సూచన మేరకు కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, సీఎంఆర్ షాపింగ్ మాల్ వైజాగ్ మేనేజర్ మల్లెల బాబ్జి, కూటమి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ గౌతమి గోదావరి నది ఒడ్డున వెలసిన శ్రీ ఉమా సమేత సోమేశ్వర స్వామి ముఖద్వారం నిర్మాణం భక్తుల చేరకాల కోరిక... ఆ భక్తుల కోసం కోసం మంత్రి సుభాష్ సిఎంఆర్ షాపింగ్ మాల్ ( వైజాగ్) వారిని కోరడం జరిగిందని, ఈ మేరకు సిఎంఆర్ ద్వారా సుందరపల్లిలో ముఖద్వారం నిర్మించేందుకు అవకాశం కలిగిందన్నారు. ప్రజలు కోరుకున్న విధంగా నియోజవర్గ అభివృద్ధి కోసం మంత్రి సుభాష్ ప్రభుత్వ పరంగానే కాకుండా, సిఎస్ఆర్ నిధులు, వ్యక్తిగతంగా కూడా అభివృద్ధి చేయటం ఆనందకరమన్నారు. నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా మంత్రి సుభాష్ నిత్యం కృషి చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు శిరెడ్డి సత్తిబాబు, ఎంపీటీసీ తాడాల జానకి రామయ్య, అడపా వెంకటేశ్వరరావు, అడపా సత్తిబాబు, సుంకర ఉదయ్ కుమార్, సలాది సత్తిబాబు, రంకిరెడ్డి మణికంఠ, అమలకట్ల బుల్లియ్య తదితరులు పాల్గొన్నారు.

# శుభం నొక్వాల్ ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**చింతూరు, మేజర్ న్యూస్** : చింతూరు మండల కేంద్రంలోని బుధవారం ప్రాజెక్ట్ అధికారి శుభం నక్వాల్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పులమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవంగా లేదా "సంవిధాన్ దివస్ " గా దేశవ్యాప్తంగా నిర్వహిస్తారని అన్నారు. 1949 నవంబర్ 26 రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిందని అన్నారు. 1950 జనవరి 26 నుండి రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని, భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం అని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాయకత్వంలో అనేకమంది చేసిన విశిష్ట కృషి వలన ఈ మహత్తర రాజ్యాంగం రూపుదిద్దుతుందని వివరించారు. అంతేకాక ఈ రాజ్యాంగ దినోత్సవం నాడు మన రాజ్యాంగాన్ని గౌరవించుకోవాలని దాని విలువలు ప్రకారం జీవించాలని, దేశ భవిష్యత్తును మరింత శ్రేయస్కరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏవో రాజ్ కుమార్, అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఎంఈఓ కుటుంబానికి యుటిఎఫ్ లక్ష ఆర్థికసహాయం



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** విధులు నిర్వహిస్తూ దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వై రామవరం మండల విద్యాశాఖ అధికారి కురసం తాతబ్బాయి దొర కుటుంబానికి యుటిఎఫ్ రాజవొమ్మంగి మండల శాఖ బుధవారంలక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేసింది. దివంగత స్వర్గీయ కీర్తిశేషులు కురసం తాతబ్బాయి దొర విధులు నిర్వహిస్తూ ఈనెల 6న దురదృష్ట సాత్తు రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడం జరిగింది.ఆయన గతంలోరాజవొమ్మంగి మండల విద్యాశాఖ అధికారిగా, ప్రధానోపాధ్యాయులుగా, ఉపాధ్యాయు లుగా సుమారు దశాబ్దకాలం పాటు రాజవొమ్మంగి మండలంలో పనిచేయడం జరిగింది.ఆయన మరణం అనంతరం యుటిఎఫ్ రాజవొమ్మంగి మండల శాఖ ఉపాధ్యాయులు తీవ్ర మనస్థాపానికి గురై ఆయనపై ప్రత్యేకమైనటువంటి అభిమానంతో స్వచ్ఛందంగా పెదకార్యం రోజైనబుధవారం నాడు స్వచ్ఛందంగా సేకరించినటువంటి ఆర్థిక సహాయన్ని వారి కుటుంబ సభ్యులకు రంపచోడవరం ఏజెన్సీడిఇఓవై మల్లేశ్వరరావు, స్థానిక మండల విద్యాశాఖ అధికారి కె. సత్యనారాయణ దొర, టి.సూరయ్య రెడ్డి చేతుల మీదగా రూ. లక్ష రూపాయల అందజేసి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్నిచ్చి భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ ఆర్థిక రాయితీకు మా వంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని అధికారులు, సంఘ సభ్యులు తెలియజేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుబ్బారావు కానీ శ్రీను, జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, జిల్లా ప్రత్యేక కార్యదర్శి బొజ్జయ్య , కుటుంబ సంక్షేమ బోర్డు డైరెక్టర్ పైడిమల్లి, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటలక్ష్మి గారు అసోసియేట్ అధ్యక్షులు అధ్యక్షురాలు, గొలగని శ్రీను, కోడూరి లోవరాజు, జిల్లా కౌన్సిలర్స్ మిరియాల సత్యవతి, పొట్టబోయిన రమణ ఆడిటర్ మఠం శేఖర్ బాబు, సీనియర్ ఉపాధ్యాయులు గుమ్మడి శ్రీరామ్మూర్తి, మేడ సింహాచలం, లింగేటి గంగరాజు, ఆవూరి లచ్చన్న, ఆగూరి వెంకటరమణ, చెన్నంశెట్టి చిట్టిబాబు, తీగల గణేష్, పుల్లి రామకృష్ణ, ఈక బాపూజీ, కోటం సత్యనారాయణ, కళింకోట సత్యనారాయణ, పాస నాగరాజు, పోతుబంది శ్రీను, వేమనపల్లి అమ్మాజీ, కోపూరి రమేష్, జంప పాండురాజు, చిడిపల్లి శ్రీనివాసుచెదల సత్యనారాయణ, తదితర ఉపాధ్యాయ మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది.